# పేద కుటుంబాల సంక్షేమమే లక్ష్యం

● ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య

ధర్మసాగర్ : రాష్ట్ర ప్రభుత్వం పేద కుటుంబాల సంక్షేమమే లక్ష్యంగా అనేక పథకాలు అమలు చేస్తోందని స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య తెలిపారు. మండల కేంద్రంలోని తహసీల్ కార్యాలయంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 41 మందికి మంగళవారం ఆయన కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కులు పంపిణీ చేసి మాట్లాడారు. స్వరాష్ట్ర సాధన అనంతరం అధికారంలోకి వచ్చిన బీఆర్‌ఎస్ పార్టీ పేద కుటుంబాలకు అండగా నిలిచే లక్ష్యంతో అనేక పథకాలకు రూపకల్పన చేసి అమలు చేస్తోందని చెప్పారు. రైతులు, కార్మికులు, అన్ని వర్గాల ప్రజలను ప్రభుత్వం ఆదుకుంటోందని తెలిపారు. సీఎం కేసీఆర్ నేతృత్వంలో రాష్ట్రంలోని అన్ని పేద కుటుంబాలకు సంక్షేమ పథకాలు ఖచ్చితంగా అందుతున్నాయని వివరించారు. కరోనా విళయ తాండవం చేసిన సమయంలో ప్రపంచ ఆర్థిక వ్యవస్థ కుదేలైనా ప్రజలను, రైతులను ఆర్థికంగా ఆదుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం ఏమాత్రం వెనుకడుగు వేయలేదన్నారు. సంక్షేమ పథకాల అమలులో దేశంలోనే తెలంగాణ నెంబర్ వన్ స్థానంలో నిలవడంలో సీఎం కేసీఆర్ కృషి మరువలేనిదని కొనియాడారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను పేదలు వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ నిమ్మ కవిత, తహసీల్దార్ రజని, బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు, మల్లక్‌పల్లి సర్పంచ్ మునిగెల రాజు, జెడ్పీ కోఆప్షన్ సభ్యురాలు జుబేదాలాల్, ఎంపీటీసీ బొడ్డు శోభ, నాయకులు బొడ్డు ప్రభుదాస్, రావుల వెంకట్‌రెడ్డి, బొడ్డు సోమయ్య, పాల్గొన్నారు.


చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే రాజయ్య

# మల్లన్నకు ఎమ్మెల్యే రమేశ్ పూజలు

ఐనవోలు : మండల కేంద్రంలోని శ్రీమల్లికార్జునస్వామికి బీఆర్‌ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేశ్ మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. తన జన్మదినాన్ని పురస్కరించుకుని ఆయన ఆలయానికి రాగా సాంప్రదాయం ప్రకారం అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో అరూరి రమేశ్ ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు, వేదపండితులు ఆయన్ను ఆశీర్వదించి స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేసి శేషవస్త్రాలతో సత్కరించారు. తదనంతరం ఆలయ ఆవరణలో ఎమ్మెల్యే రమేశ్ మొక్క నాటి మండల నాయకుల సమక్షంలో కేక్ కట్ చేశారు. నాయకులు ఆయన్ను గజమాలతో సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ మార్నేని మధుమతి, జెడ్పీ వైస్ చైర్మన్ గజ్జెల శ్రీరాములు, వైస్ ఎంపీపీ తంపుల మోహన్, బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పోలెపల్లి శంకర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి బుర్ర రాజశేఖర్, అధికార ప్రతినిధి మిద్దెపాక రవీందర్, జెడ్పీ కోఆప్షన్ సభ్యులు ఉస్మాన్ అలీ, గుంశావలీ, నాయకులు మాదాసు బాబు, దేవేందర్, రాజు, దేవికరెడ్డి, కోమలత, నరేశ్, కొమురయ్య, సురేశ్, భాస్కర్, రాఘవులు, అబ్బాస్ అలీ, కత్తి దేవేందర్, కుమారస్వామి, కల్పన, రాజు, రమేశ్, సతీశ్, పరమేశ్ తదితరులు పాల్గొన్నారు.


ఆలయంలో పూజ చేస్తున్న ఎమ్మెల్యే రమేశ్

## బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడికి సన్మానం



కమలాపూర్ : మండలంలోని ఉప్పల్ గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు, ప్రముఖ పారిశ్రామిక వేత్త స్వర్గం రవిని గ్రామానికి చెందిన పాఠశాల విద్యార్థులు మంగళవారం ఘనంగా సన్మానించారు. 2022–23 విద్యా సంవత్సరంలో రవి సొంత ఖర్చులతో విద్యార్థులకు టై, బెల్ట్‌లు, బ్యాడ్జీలు అందించడంతోపాటు రామప్ప, లక్నవరం తదితర ప్రాంతాలకు విజ్ఞాన, విహార యాత్రలకు తీసుకెళ్లారు. ఈ క్రమంలోనే రవిని విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రవి మాట్లాడారు. వచ్చే విద్యా సంవత్సరంలో విద్యార్థులను అజంతా, ఎల్లోరా ప్రాంతాలకు విజ్ఞాన, విహార యాత్రకు పంపిస్తానని హామీ ఇచ్చారు. విద్యార్థులకు తోడ్పాటు అందించడానికి ఎల్లవేళలా ముందుంటానని చెప్పారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థినికి రూ.లక్ష సాయం

● బీఆర్‌ఎస్ నేత సాయినేని ఔదార్యం

కమలాపూర్ : మండలంలోని ఉప్పల్ గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు నాయినేని తిరుపతిరావు తన జన్మదినం సందర్భంగా పేద విద్యార్థిని సముద్రాల మానసకు లక్ష రూపాయల ఆర్థికసాయం అందించి ఔదార్యం చాటుకున్నారు. ఈ మేరకు తిరుపతిరావు ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి చేతుల మీదుగా మానసకు మంగళవారం రూ.లక్ష (ఫిక్స్‌డ్ డిపాజిట్) బాండ్ అందజేశారు. ఈ సందర్భంగా తిరుపతిరావు మాట్లాడారు. మానసకు తండ్రి లేని, పేదరికం నేపథ్యంలో భవిష్యత్‌లో వివాహం కోసం ప్రస్తుతం రూ.లక్ష రూపాయల బాండ్ అందించినట్టు తెలిపారు. పేద కుటుంబాలకు తాను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. అలాగే గ్రామానికి చెందిన పుల్ల హేమంత్ కుమార్ రూ.5 వేలు సాయం అందజేశారు. తొలుత తిరుపతిరావు జన్మదిన వేడుకలు నిర్వహించగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డి పాల్గొని ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమాల్లో ఎంపీపీ తడక రాణి శ్రీకాంత్, జెడ్పీటీసీ లాండిగె కల్యాణి లక్ష్మణ్‌రావు, పీఏసీఎస్ చైర్మన్ పేరాల సంపత్‌రావు, జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపెల్లి రాజేశ్వర్‌రావు, సర్పంచ్ ఎర్రబెల్లి దేవేందర్‌రావు, ఎంపీటీసీ ఎర్రబెల్లి సంపత్‌రావు, కోఆప్షన్ సభ్యుడు ఖాజా హసనొద్దీన్, మాజీ జెడ్పీటీసీ మారెపెల్లి నవీన్‌కుమార్, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు స్వర్గం రవి, నాయకులు తూర్పాటి ఉపేందర్ పాల్గొన్నారు.


బాండ్ అందజేస్తున్న కౌశిక్‌రెడ్డి, తదితరులు

# మహిళల ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యం

● డీఆర్డీఓ శ్రీనివాస్ కుమార్

ఆత్మకూరు : రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తోందని డీఆర్డీఓ శ్రీనివాస్ కుమార్ తెలిపారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ)లో మంగళవారం నిర్వహించిన 'ఆరోగ్య మహిళ' కార్యక్రమాన్ని ఆయన పరిశీలించి మాట్లాడారు. మహిళల కోసం వైద్యసేవలు అందించే దిశగా ప్రభుత్వం ప్రత్యేకంగా మంగళవారాల్లో 'ఆరోగ్య మహిళ' కార్యక్రమ నిర్వహణకు నిర్ణయించిందని తెలిపారు. మహిళలకు 8 రకాల వైద్యపరీక్షలు ఉచితంగా నిర్వహించడంతోపాటు మందులు అందిస్తారని చెప్పారు. ఈ అవకాశాన్ని మహిళలు వినియోగించుకుని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. వైద్యులు, సిబ్బంది విధి నిర్వహణలో సమర్థవంతంగా వ్యవహరించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాస్‌రెడ్డి, వైద్యాధికారి డాక్టర్ స్పందన, ఏపీఎం లలితదేవి, ఈజీఎస్ ఏపీఓ రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న డీఆర్‌డీఓ శ్రీనివాస్ కుమార్

## క్లుప్తంగా

### డీఆర్డీఓ విచారణ

శాయంపేట : ప్రజావాణిలో అందిన ఫిర్యాదుపై మండలంలోని కొత్తగట్టు సింగారం గ్రామంలో డీఆర్‌డీఓ శ్రీనివాస్ కుమార్ మంగళవారం విచారణ చేపట్టారు. వివరాలిలా.. గ్రామానికి చెందిన కిషన్‌రెడ్డి 2014లో వార్డు స్థానానికి పోటీ చేసే క్రమంలో గ్రామ పంచాయతీకి పన్ను బకాయి ఉన్నప్పటికీ బకాయి లేనట్టు తప్పుడు సర్టిఫికెట్ ఇచ్చారని గ్రామానికి చెందిన విభూషన్‌రెడ్డి ప్రజావాణిలో ఇటీవల ఫిర్యాదు చేశాడు. అలాగే కిషన్‌రెడ్డితో తనకు భూవివాదం ఉన్నప్పటికీ గ్రామ పంచాయతీలో అక్రమంగా పేరు మార్పిడి చేశారని ఆరోపించారు. జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు విభూషన్‌రెడ్డి ఫిర్యాదుపై డీఆర్డీఓ శ్రీనివాస్ కుమార్ క్షేత్రస్థాయి విచారణ చేపట్టారు. ఉన్నతాధికారులకు నివేదిక అందించనున్నట్టు ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ఆమంచ కృష్ణమూర్తి, ఎంపీఓ రంజిత్‌కుమార్, ఏపీఓ అనిత, పంచాయతీ కార్యదర్శి సౌజన్య, తదితరులు పాల్గొన్నారు.

### 'పోక్సో' కేసు నమోదు

ఆత్మకూరు : మండల కేంద్రానికి చెందిన యువకుడిపై పోక్సో చట్టం కింద కేసు నమోదైంది. ఎస్సై ప్రసాద్ కథనం ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన దయ్యాల మహేశ్ ఓ బాలికతో అసభ్యంగా ప్రవర్తించాడు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్టు ఎస్సై తెలిపారు.

### విద్యుత్ స్తంభాన్ని ఢీకొని కారు బోల్తా

పరకాల : విద్యుత్ స్తంభాన్ని ఢీకొని కారు బోల్తా పడిన ఘటన మండలంలోని వెల్లంపల్లి రోడ్డులోని రాజిపేట వద్ద మంగళవారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం వివరాలిలా.. హనుమకొండకు చెందని ఓ వ్యక్తి కారు వేగంగా నడుపుతూ రాజిపేట వద్ద ప్రమాదవశాత్తు విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో విద్యుత్ స్తంభం విరిగిపోయి కారుపల్టీ కొట్టింది. అయితే కారులో ఎయిర్ బెలూన్లు తెరుచుకోవడంతో సదరు వ్యక్తికి ప్రాణాపాయం తప్పిందని తెలిసింది. కాగా నిద్రమత్తులో డ్రైవింగ్ చేయడం వల్లే ప్రమాదం జరిగి ఉంటుందని తెలుస్తోంది. తమకు ఎలాంటి ఫిర్యాదూ అందలేదని పోలీసులు తెలిపారు.

### 'విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలి'



శాయంపేట : పదో తరగతి ప్రశ్నపత్రం లీకేజీకి నైతిక బాధ్యత వహిస్తూ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబిత ఇంద్రారెడ్డి పదవికి రాజీనామా చేయాలని బీఎస్‌ఎస్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు మగ్గం సుమన్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పదో తరగతి ప్రశ్నపత్రం లీకేజీ విద్యార్థి లోకాన్ని తీవ్ర ఆందోళనకు గురి చేస్తోందని తెలిపారు. టీఎస్‌పీఎస్సీ ప్రశ్నప్రతాల లీకేజీని మరువకముందే పదో తరగతి ప్రశ్నపత్రాలు లీకౌతుండడం రాష్ట్ర ప్రభుత్వ, విద్యాశాఖ ఉన్నతాధికారుల నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనమన్నారు. ప్రశ్నపత్రాల లీకేజీ వల్ల రాత్రింబవళ్లు కష్టపడి చదువుతున్న విద్యార్థులు నష్టపోయే ప్రమాదం ఉందని ఆందోళన వెలిబుచ్చారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం, విద్యాశాఖ ఉన్నతాధికారులు స్పందించి లీకేజీకి కారణమైన వారిని కఠినంగా శిక్షించడంతోపాటు ఇకనుంచైనా ప్రశ్నప్రతాలు లీకవకుండా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళనలు తప్పవని హెచ్చరించారు.

### హోటళ్లలో తనిఖీ

వరంగల్ అర్బన్ : వరంగల్ అండర్ రైల్వేగేట్ ప్రాంతంలోని శంభునిపేట జంక్షన్‌లో పలు హోటళ్లలో మంగళవారం ప్రజారోగ్యం అధికారులు, సిబ్బంది తనిఖీలు నిర్వహించారు. తినుబండారాల శుచి, శుభ్రత పరిశీలించారు. శుభ్రత పాటించని పలు హోటళ్లు, టిఫిన్ సెంటర్ల నిర్వాహకులపై రూ.5 వేలు జరిమానా విధించినట్లు అధికారులు తెలిపారు. తనిఖీల్లో సీఎంహెచ్‌ఓ రాజేష్, సాని టరీ సూపర్‌వైజర్ మాదాసి సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

### పవిత్ర మాసం రంజాన్

హన్మకొండ: ముస్లింలకు పవిత్రమాసం రంజాన్ అని జిల్లా సబ్ ట్రెజరీ అధికారి గుజ్జ రాజు అన్నారు. మంగళవారం హనుమకొండ రాంనగర్‌లో తెలంగాణ రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ వరంగల్ యూనిట్ అధ్యక్షుడు మహమ్మద్ ఆదిల్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు జరిగింది. కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఇఫ్తార్ విందులు మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయన్నారు. మహమ్మద్ రఫీ, అజహర్ మహమ్మద్, ముజాహిద్, వహీద్ గుల్షన్ పాల్గొన్నారు.

### వైద్యపరీక్షలు

కాజీపేట: కాజీపేట 62వ డివిజన్ విష్ణుపురి కాలనీలో ఉన్న రైల్వే పెన్షనర్స్ అసోసియేషన్ కార్యాలయంలో మంగళవారం ఉచిత వైద్య శిబిరంను సంఘం అధ్యక్షుడు పి.కృష్ణమూర్తి ప్రారంభించారు. డాక్టర్ మోహన్స్ ఆస్పత్రి వైద్యుల పర్యవేక్షణలో 80 మంది సభ్యులకు ఉచితంగా వైద్యపరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి గుర్రపు సుధాకర్ రావు, చంద్రమోహన్, సత్యనారయణ, వి.నాగేష్, ఎంకె మూర్తి, బాబురాజ్, సత్య ప్రకాస్ పాల్గొన్నారు.

# ఆర్టీసీ ప్రయాణికులకు మెరుగైన సేవలు

● డిపో మేనేజర్ కృష్ణమూర్తి

శాయంపేట : ప్రయాణికులకు మరింత మెరుగైన సేవలు అందించే దిశగా ముందుకు సాగుతున్నట్టు ఆర్టీసీ పరకాల డిపో మేనేజర్ (డీఎం) కృష్ణమూర్తి తెలిపారు. మండలంలోని తహరాపూర్ గ్రామంలో 'ప్రజల వద్దకు ఆర్టీసీ' కార్యక్రమం మంగళవారం నిర్వహించగా ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రజలను సురక్షితంగా గమ్యస్థానానికి చేర్చడంలో ఆర్టీసీ ముందుంటోందని తెలిపారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా మారుమూల పల్లెలకు సైతం ఆర్టీసీ బస్సులను నడిపిస్తున్నట్టు చెప్పారు. ప్రజలు ఆర్టీసీ సేవలను వినియోగించుకోవడం ద్వారా ఆదరించి సంస్థ బలోపేతానికి సహకరించాలని కోరారు. అనంతరం దివ్యాంగులకు ఉచిత బస్‌పాస్‌లు అందించారు. కార్యక్రమంలో ఆర్టీసీ ఉద్యోగి సదానందం, తదితరులు పాల్గొన్నారు.


దివ్యాంగుడికి బస్‌పాస్ అందజేస్తున్న కృష్ణమూర్తి

## వాస్తు పండితులకు బిరుదు ప్రదానం



పరకాల : పట్టణానికి చెందిన వాస్తు పండితులు పరాశం కిరణ్‌కుమారాచర్యులు, వరికోల్ గ్రామానికి చెందిన భట్టర్ శ్రీనివాసాచార్యులుకు విశ్వజ్యోతి జ్యోతిష్య విజ్ఞాన సంస్థ ఆధ్వర్యంలో విజయవాడలో సోమవారం రాత్రి నిర్వహించిన వాస్తు పురోహిత్ బిరుదు నిర్వాహకులు ప్రదానం చేశారు. శోభకృత్ నామ సంవత్సర ఉగాది పురస్కారాల్లో భాగంగా కిరణ్‌కుమారాచార్యులు, శ్రీనివాసాచార్యులు బిరుదు అందుకున్నారు. వాస్తు శాస్త్రాలలో వారి పాండిత్యాన్ని గుర్తించడంతోపాటు, వారు చేసిన సేవలకు గాను బిరుదు అందించి సన్మానించినట్టు నిర్వాహకులు పేర్కొన్నారు.

# జగ్జీవన్‌రామ్ సేవలు స్ఫూర్తిదాయకం

● బార్ అసోసియేషన్ అధ్యక్షుడు చంద్రమౌళి

పరకాల : దేశ ఉపప్రధానిగా, కేంద్ర మంత్రిగా, సంఘ సంస్కర్తగా బాబు జగ్జీవన్‌రాం అందించిన సేవలు స్ఫూర్తిదాయకమని పరకాల బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వి.చంద్రమౌళి కొనియాడారు. స్థానిక కోర్టు ఆవరణలో అసోసియేషన్ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్‌రాం జయంతి వేడుకలను మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జగ్జీవన్‌రాం చిత్రపటానికి న్యాయవాదులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం చంద్రమౌళి మాట్లాడారు. బాబు జగ్జీవన్‌రాం బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి పాటుపడ్డారని చెప్పారు. జగ్జీవన్‌రాం జీవితం సమాజంలోని ప్రతిఒక్కరికీ ఆదర్శప్రాయమని తెలిపారు. జగ్జీవన్‌రాం ఆశయాలను కొనసాగించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మేకల శ్రావణ్, సీనియర్ న్యాయవాదులు మేరుగు శ్రీనివాస్, పున్నం రాజిరెడ్డి, బందెల స్వామి, కూకట్ల శ్రీనివాస్, వేణు, రాహుల్, సురేశ్‌కుమార్, సాయికృష్ణ పాల్గొన్నారు.


పూలమాలలు వేస్తున్న చంద్రమౌళి, సభ్యులు

# అంధత్వ రహిత సమాజమే ధ్యేయం

ఎల్కతుర్తి : అంధత్వ రహిత సమాజ నిర్మాణమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కంటివెలుగు కార్యక్రమాన్ని చేపట్టిందని జెడ్పీటీసీ వంగ రవీందర్ తెలిపారు. భీమదేవరపల్లి మండలంలోని మాణిక్యాపూర్, గట్లనర్సింగాపూర్ గ్రామాల్లో ఏర్పాటు చేసిన కంటివెలుగు శిబిరాలను ఎంపీపీ జక్కుల అనిత, ఎంపీడీఓ భాస్కర్‌లతో కలిసి జెడ్పీటీసీ రవీందర్ మంగళవారం ప్రారంభించి మాట్లాడారు. మండలంలోని 15 ఏళ్లకుపైబడ్డ వయస్కులైన ప్రతిఒక్కరూ కంటివెలుగు కేంద్రాల్లో ఉచితంగా పరీక్ష చేయించుకోవచ్చని చెప్పారు. కంటివెలుగు శిబిరాన్ని ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. వైద్యులు పలువురికి పరీక్షలు నిర్వహించి ఉచితంగా కళ్లద్దాలు అందజేశారు. కార్యక్రమాల్లో సర్పంచ్‌లు వేల్పుల రవి, చంద్రకళ, ఎంపీటీసీ గోపీశర్మ, తదితరులు పాల్గొన్నారు.


శిబిరాన్ని ప్రారంభిస్తున్న జెడ్పీటీసీ రవీందర్

# యువత ఉపాధికి 'జీఎంఆర్‌ఎం' కృషి

● బీఆర్‌ఎస్వీ రాష్ట్ర నాయకుడు కొమ్ముల శివ

శాయంపేట : నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే దిశగా గండ్ర మోహన్‌రెడ్డి మెమోరియల్ (జీఎంఆర్‌ఎం) ట్రస్ట్ కృషి చేస్తోందని బీఆర్‌ఎస్వీ రాష్ట్ర నాయకుడు కొమ్ముల శివ తెలిపారు. బీఆర్‌ఎస్ రాష్ట్ర యువనేత, ట్రస్ట్ చైర్మన్ గండ్ర గౌతంరెడ్డి చొరవతో డ్రైవింగ్‌లో ఉచిత శిక్షణ పొందుతున్న నిరుద్యోగ యువతకు ఆర్టీఏ అధికారులు మంగళవారం లెర్నింగ్ లైసెన్స్‌లు అందజేశారు. ఈ సందర్భంగా శివ మాట్లాడారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, వరంగల్ జెడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి దంపతుల తనయుడైన గౌతంరెడ్డి అతడి తల్లిదండ్రుల స్ఫూర్తితో ప్రజాసేవ చేస్తున్నాడని తెలిపారు. ట్రస్ట్ తరపున అనేక కార్యక్రమాలు చేపడుతున్నారని చెప్పారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా కారు డ్రైవింగ్‌లో ఉచిత శిక్షణ ఇప్పిస్తున్నారని తెలిపారు. నిరుద్యోగ యువత ట్రస్ట్ ద్వారా అందిస్తున్న శిక్షణను వినియోగించుకుని అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో నాయకులు మల్లికార్జున్, జంగిలి వెంకటేశ్, నిఖిల్, అశోక్, వినోద్, నరేశ్, అరుణ్, సాయి, వినాయక్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.


నిరుద్యోగ యువకులతో శివ, తదితరులు

# బాధిత కుటుంబాలను ఆదుకోవాలి

శాయంపేట : మిర్చి ఏరడానికి ఆటోలో వెళ్తూ ప్రమాదానికి గురై మృతి చెందిన ముగ్గురు కూలీల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఐ మండల నాయకులు బత్తిని సదానందం, అనుకారి అశోక్ డిమాండ్ చేశారు. మండలంలోని పెద్దకొడెపాక గ్రామ శివారులో గుడిసెలు వేసిన ప్రాంతంలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవల పరకాల చలివాగు వద్ద జరిగిన ప్రమాదంలో ముగ్గురు కూలీలు మృతి చెందగా ఇప్పటికీ బాధిత కుటుంబాలకు ప్రభుత్వం సాయం అందించలేదని తెలిపారు. పేద కూలీలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం సరికాదన్నారు. పార్టీ పేదలకు అండగా పోరాడుతుందని చెప్పారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి మృతి చెందిన కూలీల కుటుంబాలకు రూ.10 లక్షలు చొప్పున ఎక్స్‌గ్రేషియా చెల్లించడంతోపాటు ప్రమాదాల నివారణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని, గుడిసెవాసులందరికీ పట్టాలివ్వాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు తప్పవని స్పష్టం చేశారు. కార్యక్రమంలో నాయకులు మారెపల్లి క్రాంతికుమార్, అరికిల్ల దేవయ్య, మొగ్గం సుమన్, తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న సదానందం

## విద్యార్థులకు 'కుంగ్‌ఫూ' శిక్షణ



ధర్మసాగర్ : మండలంలోని నారాయణగిరి గ్రామంలోని జెడ్పీ హైస్కూల్‌లో విద్యార్థులకు వ్యాయామ ఉపాధ్యాయుడు వక్కల కిషోర్ కుంగ్‌ఫూపై సోమవారం శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కుంగ్‌ఫూలో ఎెల్లో, గ్రీన్, మెరున్, బ్రౌన్, బ్లాక్ బెల్ట్‌లుంటాయని చెప్పారు. బ్లాక్ బెల్ట్ పొందితే శారీరక, మానసిక బోధనలు అర్థం చేసుకోవడానికి అనేక నైపుణ్యాలను నేర్చుకోవాల్సి ఉంటుందన్నారు. కుంగ్‌ఫూ ఆడపిల్లలకు ఆత్మరక్షణకు ఉపయోగ పడుతుందని తెలిపారు. కుంగ్‌ఫూనను ఆయుధాలు లేకుండా పోరాడే విద్యగా అభివర్ణించారు.

# ప్రతిఇంటికీ విద్యుత్ మీటర్ తప్పనిసరి

దామెర : ప్రతి ఇంటికీ విద్యుత్ మీటర్ తప్పనిసరిగా ఉండాలని ఆ శాఖ ఏఈ గుర్రం రమేశ్ స్పష్టం చేశారు. మండలంలోని ఊరుగొండ, దుర్గంపేట్, ఓగ్లాపూర్ గ్రామాల్లోని ఎస్సీ కాలనీల్లో విద్యుత్ శాఖ ఉద్యోగులు మంగళవారం పర్యటించి ప్రజలకు విద్యుత్ మీటర్ల ఏర్పాటుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏఈ రమేశ్ మాట్లాడారు. ఎస్సీ, ఎస్టీ సామాజికవర్గాలకు చెందిన పేదలకు నెలకు 101 యూనిట్ల విద్యుత్‌ను ఉచితంగా వినియోగించుకునే అవకాశాన్ని కల్పించినట్టు తెలిపారు. మీటర్ లేకుండా అక్రమంగా విద్యుత్ వినియోగిస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఆధార్ కార్డు, ఎస్సీ, ఎస్టీ కుల ధ్రువీకరణ పత్రం, ఫొటోతో మీసేవా కేంద్రంలో వెయ్యి రూపాయలు ఫీజు చెల్లించి మీటర్ పొందాలని సూచించారు. కార్యక్రమంలో సబ్ ఇంజనీర్ చందన, లైన్ ఇన్‌స్పెక్టర్లు ఎం.రవీందర్, వేణుగోపాల్, లైన్‌మెన్లు పి.సురేష్, రవీందర్, మనోహర్, జెఎల్‌ఎం కృష్ణ తదితరులు పాల్గొన్నారు.


అవగాహన కల్పిస్తున్న ఏఈ రమేశ్, తదితరులు

# 'ఉపాధి' పనులను వినియోగించుకోండి

శాయంపేట : మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులను కూలీలు వినియోగించుకోవాలని సర్పంచ్ చిట్టిరెడ్డి రాజిరెడ్డి కోరారు. మండలంలోని పత్తిపాక గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను మంగళవారం ఆయన పరిశీలించి మాట్లాడారు. జాబ్ కార్డు కలిగిన ప్రతిఒక్కరూ ఉపాధి హామీ పథకం కింద చేపట్టే పనులను వినియోగించుకుని లబ్ధి పొందాలని సూచించారు. వేసవి నేపథ్యంలో పని ప్రదేశాల్లో కూలీల కోసం తాగునీటి, ఇతర సదుపాయాలు కల్పించాలని అధికారులను కోరారు. ఎండల తీవ్రత పెరుగుతోందని, పనులను ఉదయం వేళల్లోనే చేయించేలా అధికారులు, సిబ్బంది చొరవ తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు పెండెల కిరణ్, గజ్జి శ్యామ్, పసుల ప్రవీణ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.


కూలీలతో మాట్లాడుతున్న సర్పంచ్ రాజిరెడ్డి

## పరిశోధనలపై ఆసక్తి పెంచుకోవాలి

కాజీపేట అర్బన్ : విద్యార్థులు పరిశోధనలపై ఆసక్తిని పెంపొందించుకోవాలని తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ (టీఎస్‌డబ్ల్యూఆర్) గురుకుల డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సురేష్‌కుమార్ తెలిపారు. హంటర్‌రోడ్డులోని ఆ గురకుల బాలికల డిగ్రీ కళాశాలలో రీజినల్ సైన్స్ సెంటర్ ఆధ్వర్యంలో మంగళవారం నేషనల్ సైన్స్ డే వేడుకలను నిర్వహించారు. శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకునేందుకు రీజినల్ సైన్స్ సెంటర్‌ను సందర్శించాలని అన్నారు. విద్యార్థినులకు సైన్స్ అండ్ టెక్నాలజీపై పలు పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు.

# 'ఇంటింటికీ బీజేపీని తీసుకెళ్లాలి'

ఖిలా వరంగల్: పార్టీ బలోపేతానికి ఇంటింటికి బీజేపీని తీసుకెళ్లాలని ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు కందిమళ్ల మహేష్ పిలుపునిచ్చారు. మంగళవారం వరంగల్ 38వ డివిజన్ పడమరకోట జంక్షన్ అమర వీరుల స్తూపం వద్ద బీజేపీ 38వ డివిజన్ అధ్యక్షుడు ఎల్లబోయిన చంద్రమోహన్ ఆధ్వర్యంలో పల్లెపల్లెకు మోర్చా ఓబీసీ, ఇంటింటికి బీజేపీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా మహేష్ హాజరై ఇంటింటా బీజేపీ వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో వేల్పుల నందు, ఉప్పాల రాజేందర్, అంకాల జనార్ధన్, ఇనుముల రాజు, కంద్రతి శ్రీను, ప్రవీణ్, మహేష్, పాల్గొన్నారు.

# రక్తదానం సామాజిక బాధ్యత

హసన్‌పర్తి: రక్తదానం సామాజిక బాధ్యతగా గుర్తించాలని ఐఆర్‌సీఎస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఈవీ శ్రీనివాస్ అన్నారు. కిట్స్ స్టూడెంట్ యాక్టివిటీ సెంటర్, ఐఆర్‌సీఎస్ సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ రక్తదానం ప్రాణ దానంతో సమానమన్నారు. కిట్స్ విద్యార్థులు 508 యూనిట్ల రక్తాన్ని అందించినట్లు చెప్పారు. కిట్స్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అశోక్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఆరు నెలలకోసారి రక్తదానం చేయాలని సూచించారు. విద్యార్థులు ముందుకు వచ్చి రక్తదానం చేయడం అభినందనీయమన్నారు. లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో రక్తదాతలకు పండ్లు అందజేశారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ జి ల్లా వైస్ గవర్నర్ కె. వెంకట్‌రెడ్డి, ప్రొఫెసర్ నా రాయణ, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సీ.సతీష్‌చంద్ర, డాక్టర్ ప్రభాకరాచారి, స్టూడెంట్ క్లబ్ ప్రతినిధులు సాయిచంద్, జగన్మోహన్‌రెడ్డి, సంజయ్, జునైద్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఈవీ శ్రీనివాస్

## స్థలం విక్రయించకుండా చర్యలు తీసుకోవాలి

ఖిలావరంగల్: ప్రభుత్వ చెరువు శిఖం భూముల్లో వేసిన గుడిసె స్థలాన్ని విక్రయించకుండా తగిన చర్యలు తీసుకోవాలని స్థానిక కార్పొరేటర్ మరుపెల్లి రవి కోరారు. మంగళవారం తహసీల్దార్ ఫణికుమార్‌ను గుడిసెవాసులతో కలిసి ఆయన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 17 ఏళ్ల క్రితం డీకే నగర్ పేరుతో పేదలు సామూహికంగా గుడిసెలు వేసుకుని జీవనం సాగిస్తున్నారన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్న గుడిసెవాసులు తమ గుడిసెస్థలాన్ని ఇతరులకు విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారని ఆరోపించారు. గుడిసెవాసులు ఎవరైనా అమ్మినా, కొనుగుగోలు చేసిన చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని వినతిప్రతంలో పేర్కొన్నారు. వెంటనే ఆయన పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ హామీ ఇచ్చినట్లు తెలిపారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో కుండె రాజు, నరసింహా, దాసరి రాజు, అమీర్, రావుల రవి, పిట్టల రాజు, పొలం రంజిత్, మంద రమ, విజయ, చీరలక్ష్మీ, మహేశ్వరి, వెన్నం పద్మ తదితరులు పాల్గొన్నారు